నమస్తే తెలంగాణ

# ఎస్‌బీఐ సేవలపై గ్రామస్తులకు అవగాహన




గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న బ్యాంకు అధికారులు

కులకచర్ల, ఆగస్టు 7: స్టేట్ బ్యాంకు ద్వారా అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చిన్మయి కుమార్ రీజినల్ డైరెక్టర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో కులకచర్ల ఎస్‌బీఐ ఆధ్వర్యంలో బ్యాంకు సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు సేవలు తెలియక చాలా మంది ఖాతాదారులు వాటిని వినియోగించుకోలేక పోతున్నారన్నారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ గోపాల్ సింగ్, బ్యాంకు సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

08/08/2025 | Vikarabad | Page : 4
Source : https://epaper.ntnews.com/